మీ మదిలో ఒక స్వప్నమాలిక
ఈ నవ నవలా చయనిక

కరిగిన హరివిల్లు	ఇంద్రగంటి జానకీబాల	నవల	5.00
విశాలప్రపంచం	"	"	5.00
సాగరతరంగాలు	మోచర్ల జయశ్యామల	"	8.50
వీళ్ళూ మనుషులేనా	కె.విజయలక్ష్మి	"	5.50
నిష్కృతి	ఆర్.ప్రమీలాకుమారి	"	6.00
భ్రమర	శీలా శివరామ్	"	5.50
తిరిగి వచ్చిన వసంతం	మల్లీశ్వరి	"	4.00
ఒక దీపం వెలిగింది	నేరెళ్ళ రామలక్ష్మి	"	5.00
మేలుకలయిక	కంచర్ల కృష్ణకుమారి	"	7.00
అరుణ	డి.కామేశ్వరి	"	9.00
సజీవ స్వప్నాలు	ఆలూరి విజయలక్ష్మి	"	8.00
మాకీ భర్తవద్దు	"	కథలు	6.00
మీరు ప్రేమించలేరు	"	"	7.00
పసిడి మనసుల పాలపాటలు	వింజమూరి లక్ష్మి	బాలసాహిత్యం	3.50

మీకు కావలసిన పుస్తకాల ఖరీదులో 1 రూపాయి తగ్గించి ముందుగా M.O పంపితే పోస్టు ఖర్చులు మేమే భరించి ఆ 1 రూపాయికి వి.పి. పోస్టులో పంపగలము.

నవోదయ

నవోదయ పబ్లిషర్స్

విజయవాడ-2.. గుంటూరు-2

"దండాలు బాబూ!"

ఎవరో పాసింజరు ఇచ్చిన డబ్బును గల్లాపెట్టెలో వేసుకొని తలెత్తి చిదరింపుగా చూసాడు ఆ కాఫీ కొట్టు యజమాని వెంకన్నశెట్టి.

వీరయ్య వీధి అరుగుమీద గొంతుగ్గా కూర్చొని దీనంగా మొహంపెట్టాడు.

"ఓ టీ యిప్పించండి బాబూ! దీంతో ఏడ్రూపాయల పద్నాలగణాల వుద్ది! ఎల్లుండి డబ్బు అందుతాది. బాకీ అంతా జమకట్టేస్తా!"

ప్రాధేయపడ్డాడు వీరయ్య, వెంకన్నశెట్టి ఎక్కడ అరువు ఆపుచేస్తాడోనన్న భయంతో.

కళ్ళు చిట్లించి వీరయ్యను అవలోకించాడు శెట్టి "అరువు ఆపుచేస్తే మొత్తం జమకట్టడం మానేస్తాడేమో!" అనుకొన్నాడు శెట్టిగారి మొహం ప్రసన్నంగా మారటంతో ధైర్యం వచ్చింది వీరయ్యకి. వీధి పెండికి తగిలించివున్న ప్లాస్టిక్ గ్లాసును చేతిలోకి తీసుకున్నాడు.

"ఓ అరకప్పు టీ ఇప్పించండి బాబూ! పనిలోకి పోవాల!" అన్నాడు.

"ఒట్టి టీయేనట్రా? రెండిడ్లీ కూడా ఏయించుకో. ఈయేల టమాటా చెట్నీ చేయించాను!" అన్నాడు శెట్టి ఆదరంగా.

"సిత్తం! తవరి దయ! ఇప్పటికే సానా బాకీపడిపోయా!" మొహమాటంగా అన్నాడు వీరయ్య.

వీరయ్య వీధి అరుగుమీద కూర్చుని ఇడ్లీ తింటూంటే—

"వీరయ్యా!" పిలిచాడు శెట్టి.

"సిత్తం! సెలవీయండి!"

"రావులుగాడు లేడూ!" అని ఆగి,

"వాడేరా! నీ మేనల్లుడు రావులు! తలారి రావులుగాడు! నాల్నెల్లబట్టి తీనేసి పోవడమేగానీ కానీ జమ కట్టడంలేదురా! నేనెక్కణ్ణుంచి తెచ్చిపెట్టను చెప్పు! అన్ని సామాన్లూ ప్రియంగా వున్నాయి గదా!"

"మా రావులుగాడా బాబూ! నాయాల! ఆడికింక అరువీయకండి బాబూ! వూరినిండా అప్పులు! దొరికినకాడికి ముప్పొద్దులా తాగేసి మా మాలపేటంతా దొర్లుతున్నాడు. కరణంగారు రెండు రోజులుబట్టి ఎన్ని కబుర్లు పంపినా ఎల్లటంలేదు!"

వీరయ్యచేత చెప్పించి బాకీ వసూలు



ఆ తర్వాత వాని ప్రవేశానికి నిరసనగా లేచి నిలబడ్డారు శాస్త్రుల్లుగారు. తింటూన్న టిఫెన్లను అలాగే వదిలేసి తక్కిన పాసింజర్లు కూడా లేచి నిలబడ్డారు. ఎదురుగా పెసరట్లు తిరగేస్తూన్న శెట్టి ఆ దృశ్యాన్ని చూసి నిశ్చేష్టుడయ్యాడు. చేతిలోని అట్లకాడని కిందపడేసి చివాల్న లేచాడు. ముందున్న టేబిలుకు చేతులు ఆన్చి హాయిగా కూర్చున్నాడు రావులు. అంతా తనవైపు కోపంగానూ ఆశ్చర్యంగానూ చూస్తూవుంటే ఏమాత్రమూ జంకలేదు. గ్లాసులోని నీళ్ళను గడగడా తాగేసి కాళీ గ్లాసును టేబిలుమీద దబాల్న వుంచాడు.

"ఏటేస్! అలా అచ్చెరంపోతారు? కూకోండి! టిపెన్లు తినండి! నానంటే ఎందుకంత బయ్యం! బందిపోటునా? కూనీకోరునా?"

తాగిన మైకంలో 'ముద్దగా వచ్చాయ్' మాటలు.

"భయంకాదురా! అసహ్యం!" అన్నారు పళ్ళుకొరుకుతూ శాస్త్రుల్లుగారు.

కిసుక్కున నవ్వాడు రావులు.

"అసయ్యవాఁ? మావంటే అసయ్యవా? మరిగయితే మా పేట సివ్వాచెలంతో ఎందుకు కులుకుతున్నావ్? అహ! తెలీ కదుగుతాను! మావుమాత్రం మడుసులం కావాఁ?"

రావులు మాటలకి దిక్కుచచ్చిపోయారు శాస్త్రులుగారు.

"ఒరేయ్! నీకేవఁయినా అమ్మోరు పూనిందేవిట్రా?" ఆశ్చర్యంగా అడిగాడు మున్సబుగారి బావమరిది.

"పూనకంనేదూ! వాలకంనేదూ! ఎల్లకొండెయ్!"

నిర్లక్ష్యంగా అన్నాడు రావులు.

"వాణ్ణి ఏ విధంగా బయటకు పంపడమా?" అని ఆలోచిస్తూ అచేతనుడై పోయాడు శెట్టి.

"ఇదిగో శెట్టి! నీ బాకీ అంతా అణాపైసల్తో యిచ్చేత్తాగానీ ఓ పెసరట్టు ఏసి పట్రా! ఉల్లిపాయిలు ఎయ్యకు! అల్లం జీలకర్రా ఎయ్! వికారంగా వుంది!"

ఆర్డరిచ్చాడు పెద్ద మోతుబరిలా.

"నీకు వికారం కాదురా పిచ్చెక్కింది! ముందు బయటకు నడు! నాక్కోపం వస్తే మనిషిని కాదు!"

వెసుకొందాఁ అనుకొన్న శెట్టి వీరయ్య మాటలకి డీలా పడిపోయాడు.

"ఏపాటియ్యాలేంటి బాబూ?" అడిగాడు వీరయ్య.

"న్యూగ్రూపాయిబుదాకా యియ్యాల!" చెప్పాడు ఏడుపుమొహంతో.

అంతలో శాస్త్రులుగారు వస్తూంటే మర్యాదకోసం చాటుకుపోయాడు వీరయ్య.

"శెట్టి! మిక్సర్ పెసరట్టు, ఉప్మా, కాఫీ!" లోనికి అడుగు పెడుతూనే ఆర్డరిచ్చారు శాస్త్రుల్లుగారు.

గల్లాపెట్టె దగ్గరనుండి గబగబా లేచాడు శెట్టి.

"అలాగే బాబూ! ఒక్క నిమిషంలో తెస్తా! తవఁరలా కూర్చోండి!" అంటూ పెనం దగ్గరకి వెళ్ళాడు.

బల్లమీద కూర్చోని, టిపిన్లు చేస్తూన్న తక్కిన పాసింజర్లతో బాతాఖానీకి దిగారు శాస్త్రుల్లుగారు. వీరయ్య టీ తాగేసి మెల్లగా జారుకొన్నాడు.

"ఇదిగో శెట్టి! ప్రెశిడెంటుగారమ్మాయికి పెళ్ళి ముహూర్తం పెట్టడానికి వెళ్ళాలి! దుర్ముహోర్తం వచ్చేస్తుంది! అర్జంటుగా తే! ఉల్లిచెక్క మరికొంచెం వెయ్!"

కేకేసారు శాస్త్రుల్లుగారు వీధిలోకి చూస్తూ.

అంతలో మబ్బులేసి వానలా రయ్‌మని దూసుకొచ్చాడు తలారి రావులు! వాడు ఏకాఏకీని హాల్లోకి రావడం, వస్తూనే శాస్త్రుల్లుగారి కెదురుగా బల్లమీద కూర్చోడం చూసి అంతా ఆశ్చర్యపోయారు.

అడుగు కదల్చకుండానే కళ్ళురిమాడు శెట్టి.

"ఏటి? నాను బయటికి వడవాలా? నామ మాత్రం డబ్బియ్యనేటి? ఇయ్యాల కాబోతే ఎల్లుండి వసూలు చేసుకొంటావ్ ఒడ్డీ కలిపి. ఈళ్ళందర్రూ నీకు రెడీ కేసే యిస్తున్నారా? ముందర్జంటుగా పెసరెట్టేసి పట్రా! నేససలే మంచోణ్ణి కాను!"

మొండిగా సరీగా సర్దుకొని కూర్చున్నాడు రావులు. ఇక లాభంలేదని ప్లేటు మార్చాడు శెట్టి.

"ఒరే! రావులూ! మీ అందరి బేరాలూ నాక్కావాలి. మన చేతికున్న అయిదు వేళ్ళా ఒక్కలా లేవుకదా! అలాగే మన వర్ణాలూ జాతులూ ఒకటిగా లేవుగదా! నువ్వు రోజూలాగే వీధి అరుగుమీద కూర్చో! టిఫినూ, టీ నీ కాళ్ళ దగ్గరికి పంపిస్తా!" యుక్తిగా నచ్చచెప్పబోయాడు శెట్టి.

"ఇదిగో సెట్టీ! వలవచ్చం మాటలాడక! నీ చేతికున్న అయిదేళ్ళనీ ఒక్కలా సూసు కొంటువ్నావా నేదా? అయిదేళ్ళకీ వుంగరాలు తగిలించావా నేదా? అలాగే మా అందర్నీ ఒక్కలాగే సూడాలి మరి!"

తెల్లమొహం వేసాడు శెట్టి! అంతా అతనిని చీకాకుగా చూసారు.

"నే చెప్పేది విను రావులూ! లే! అలా వీధి అరుగుమీద కూర్చో!" అనునయించాడు శెట్టి.

"అలా ఒదర్దయ్యా! అళ్ళలాగే నేనూ ఒచ్చిసున్నా. ఈ బల్లమీద కూకొని టేబిలుమీద టిపినెట్టుకొని మరీ తింటా!

ఇంట గెలుపు

ఎందుకియ్యావో నేనూ సూత్తా! టిఫిను ఆకులో గాదు ప్లేట్లో ఏసి పట్రా!" తెగించాడు రావులు.

"ఇదిగో శెట్టీ! ఇక్కడ టిఫిను వాడికి యిచ్చావా! యికమీదట మేమెవ్వరం నీ కొట్టుకి రాము! తెల్సిందా?"

భయపెంచారు శాస్త్రులుగారు పట్టు దలగా.

"రేపణ్ణుంచి కొట్టు మూసెయ్యాల!" అన్నాడు కరణంగారి తమ్ముడు.

"ఆఁ అంతే!" అన్నారు తక్కిన వారంతా.

"ప్లేట్లో తింటాట్ట! ప్లేట్లో!" వేళాకోళంగా అన్నాడు మున్సబుగారి బావమరిది.

"శాస్త్రుల్లుగార్రూ! తొందరపడకండి! ఆడు పొద్దుటే సుక్కేసుకొని వచ్చాడు. ఎవరితో మాటాడుతున్నాడో ఏంటి మాటాడుతున్నాడో ఆడికి తెలియదు!"

అంటూ శెట్టి సర్ది చెప్పబోతూంటే తూలుతూ లేచి నిలబడ్డాడు రావులు.

"సుక్కా సుక్కా అంటావేటయ్యా శెట్టీ! ఇక్కడ సుక్కెయ్యని వాడెవడో సెప్పు! పొద్దుగూకే యేళయేసరికి అసిరిగాడి పాకలో దూరి మూడు రుపాయిలు తాగి ముసుగేసుని సివ్వాచెలం దగ్గరికి పోతాడా సాత్తుర్లు! మున్సబుగారి బామ్మర్ది అక్కడే పక్కేత్తాడు! నీ సంగతి నాకింకా తెల్దనుకో! పోనీ ఆ గొడవెందుగ్గానీ అరిజెంటుగా అల్లం పెసరట్టు తెత్తావా నేకపోతే పెనం కాడికి పోయి నేనే యేసుకొనా?"

తూలుతూ అడుగు వేయలేకపోయాడు. వాడు అన్నంతపనీ చేస్తాడేమోనన్న భయం పుట్టుకొచ్చింది శెట్టికి.

"నే తెస్తాలే! కూర్చో!" అనక తప్పిందిగాదు.

విజయగర్వంతో అందరివైపూ చూసాడు రావులు. "ఛీ!" అని కింద వుమ్మేసారు శాస్త్రుల్లుగారు.

"ఇదిగో సాత్తుర్లూ! చీ గీ అన్నావంటే వొప్పుకోను! నాను కడజాతివాణ్ణని చీదరించుకొంటున్నావ్! ఇక్కడింతమంది పాచ్చులున్నారు! కేసెట్టేస్తా జాగర్త!" హెచ్చరించాడు.

"శాస్త్రుల్లుగారూ! ఆడితో ఏంటి! నామాటినండి!" అంటూ చేయి పట్టుకొని వీధిలోకి తీసుకెళ్ళాడు శెట్టి. తక్కినవారంతా ఒక్కుమ్మడిగా బయటకు నడిచారు. శాస్త్రులుగారితో ఏదో చెప్పి తిరిగి లోవికి వచ్చాడు శెట్టి.

రావులు ఒక్కడూ మిగిలాడు కొట్లో! ఎదురుగా గోడకు అంటించివున్న సినీమా బొమ్మనుచూస్తూ పరవశంపొందుతున్నాడు.

"ఇయ్యాల కొత్త బొమ్మొచ్చింది! పట్నం ఎల్లాల! అయిదురూపాయిలు అప్పియ్యి శెట్టీ! వడ్డీ ఏసుకో పర్వాలేదు! తప్పదియ్యాల జోతిలచ్చిమిని సూడాల! ఈ జయమ్మాలిని!"

"చూస్తా రావులూ! అల్లం జీలకర్ర వేసికదూ కావాలన్నావ్! ఒక్కనిమిషం ఆగు! జీలకర్ర తెప్పిస్తున్నా!"

యుక్తిగా చెప్పాడు శెట్టి.

"ఒక్కనిమిషం ఏటి! గంటసేపన్నా వుంటా! నాయాళ్ళు! అందరూ నన్ను నీ కొట్లో సూసి కుళ్ళి కుళ్ళి ఏడవాల!" అన్నాడు కసిగా.

నిద్రలేస్తూనే ఎవడిమొహం చూసానో! పెద్దగొడవే వచ్చిపడింది! దుకాణం మూసెయ్యాలగాబోలు! స్వగతం పలుక్కుంటూ వీధి గుమ్మంలో నిలబడి చూస్తున్నాడు ఎవరికోసమో.

అయిదునిమిషాలు గడిచాయ్. శాస్త్రులు గారూ, మున్సబుగారి బావమరిదీ కోటేసుని వెంటవేసుకొని వచ్చారు. కోటేసు రావులు తండ్రి.



''ఏట్రా రావులూ ? పెద్దా సిన్నా అక్కర్లేదూ ? మన జాతెక్కడా ఆళ్ల జాతెక్కడ ? బయటకురా !''

వీధి గుమ్మంలోనే ఆగిపోయి కొడుకుని పిలిచాడు కోటేసు.

''అరి శెట్టీ ! నువ్వూ శాస్త్రుర్లూ కల్సి సేసిన పనా యిది ? నాను రానురా ! యియ్యాల యిక్కడ ఈ కొట్లో బల్లమీద టిపిను చెయ్యాల బయటకు రావాల ! కావఁతే నువ్వు కూడా రా ! డబ్బులు వానిచ్చుకొంటాలే ! ఇదిగో శెట్టీ ! మరో పెసరట్టెయ్యి !''

కొడుకు మాటలకి కోటేసుకి తిక్కరేగింది. లోనికి ప్రవేశించి వీపుమీద రెండు వడేసి బరబరా బయటకు లాక్కుపోయాడు. పట్టులోవున్న రావులు గుమ్మంలో వెలికిలపడిపోయాడు. ఏడుపు మొదలుపెట్టాడు జనం బాగా మూగారు.

''ఏయ్ సెట్టీ ! నన్ను కొట్టించి బయటకు ఈడ్పిస్తావుకదూ ! ఇప్పుడే కలక్టేరుగారికి రిపోర్టు రాయిత్తా ! డిల్లీకి వుత్తరం రాయిత్తా. నీ అంతు చూస్తా ! ఓయ్ సాత్తుర్లూ నీ పేరు కూడా రాయిత్తా ! ఇక్కడున్న ఈళ్లందరూ సాచ్చులే ! ఆఁ ! బాబూ ! చూత్తున్నారుగందా ? ఈ సెట్టి నన్ను కొట్టించి బయటకి పంపేసాడు.'' అంటూ బేరమంటూ లేవబోయి మళ్లీ కిందబడ్డాడు.

''నీ బతుక్కి రిపోర్టొకటి !'' అంటూ కొడుకుని లేవదీసాడు కోటేసు.

''ఒరేయ్ బావూఁ నువ్వాల్లకో ! నీకు తెల్దు ! యియ్యేలే డిల్లీ ఎల్లి ఈళ్లంతు తేలుత్తా ! నాను మాలోణ్ణని బయట కీడ్పిత్తారా ! ఏయ్ సెట్టీ నీరోజులు దగ్గర పడ్డాయ్...'' అంటూ ఏవేవో వాగుతూంటే కొడుకుని తీసుకొనివెళ్లాడు కోటేసు.

''హమ్మయ్య !'' అనుకొన్నాడు శెట్టి.

గర్వంగా చూసారు శాస్త్రులుగారు.

అన్ని గ్రామాల్లోలాగే ఆ గ్రామంలోనూ పార్టీలున్నాయ్ ! పగలూ వున్నాయ్. గోరంతలు కొండంతలుచేసి పిటీషన్ తయారుచేసారు. కోటేసు ఎంత వారించినా లాభంలేకపోయింది. తాసిల్దారుగారికీ కలక్టరుగారికీ పంపడాన్కి రిపోర్టు తయారైందన్న సంగతి శెట్టికి తెల్సిపోయింది. చీమల పుట్టమీద నిలబడ్డ వానిలా గెంతులు వేస్తున్నాడు. అంతలో

ఇంట గెలుపు

ప్రెశిడెంటుగారు రమ్మన్నారని కబురు రావటంతో బయలుదేరాడు. ఎందుకైనా మంచిదని శాస్త్రులుగార్ని కూడా దీసుకొని బయలుదేరాడు.

''శెట్టీ ! మనం తొందరపడ్డావేమో !'' అన్నారు శాస్త్రులుగారు దారిలో.

''బాబూ ! తమకీ భయంగానే వుందా?'' అడిగాడు శెట్టి.

''నా మాటకేం ! ఆ కొట్టు యజమానివి నువ్వు. కాబట్టి అసలు ముద్దాయి నువ్వు. నీవే కొట్లోకి రానివ్వావుగాదనీ తగిలేసావనీ పిటీషన్ పెడతాడు ! నేను కేవలం సాక్షిని మాత్రమే ! దీనికి శిక్ష ఏవిటో తెలుసా ? శ్రీకృష్ణ జన్మస్థానం !''

భయంతో గజగజలాడిపోయాడు శెట్టి.

''అదేంటి బాబూ ! అలాగంటారూ ? కోటేసుని తీసుకొచ్చింది మీరేకదా !'' తనకు తోడు తెచ్చుకోవాలని శెట్టి తాపత్రయం.

దీపావళి కథలపోటీ
ముగింపు తేదీ
8-9-'79

''ఎవరేమి చేసినా అంతా నీ ప్రోద్బలం వల్లనే కదా ! నీ కొట్లో జరిగింది ! బాధ్యత నీదే !'' తప్పు కావాలని ప్రయత్నం చేస్తున్నారు శాస్త్రులుగారు.

''ఎలాగండీ ! ఈ వుచ్చులోంచి బయట పడ్డం ?''

''పొరపాటని ఒప్పేసుకొంటే సరి !'' సులువుగా వుపాయం చెప్పారు.

శాస్త్రులుగారూ, శెట్టీ గుమ్మంలో అడుగు పెడుతూంటే ఎదురుగా వెళ్లి తన గదిలోకి ఆహ్వానించారు ప్రెసిడెంటుగారు. రెండు అరఠావుల గ్రంథం శాస్త్రులుగారికి అందించి చదమన్నారు. శాస్త్రులుగారు ఆ సాంతం చదివి, గట్టిగా వూపిరి వదిలారు.

''నన్నుకూడా యిరికించాడన్న మాట ! ఈ దస్తూరీ కరణంగారి పినతండ్రి రామనాథంగారిది కదూ ?'' అడిగారు.

''ఎవరు రాసారన్నదిగాదు శాస్త్రుల్లుగారూ కొచ్చెను ! ఏవిటి రాసారన్నది పాయింటు ! నేనీ గ్రామానికి పెద్దననే గౌరవంతో నాతో చెప్పి చేయాలనే వుద్దేశంతో నా దగ్గరకి వచ్చారు తొందర పడొద్దూ మాట్లాడతానూ అని చెప్పి వారిని పంపించాను !'' అంటూ శెట్టిగారి వైపు తిరిగారు ప్రెశిడెంటుగారు.

''వాడ్ని కొట్టించి బయటకు పంపేసావుట !''

అడిగారు.

''బాబోయ్ ! నేను కొట్టించలేదు. తాగి అసభ్యంగా మాట్లాడుతూంటే ఆడి బాబే ఆణ్ణి నాలుగుతన్ని బయటకు లాక్కుపోయాడు ! నేనేవీఁ ఎరగను ! శాస్త్రుల్లుగారు కూడా వున్నారు ! అడగండి !''

గుండెలు బాదుకొన్నాడు శెట్టి.

నవ్వాపేస్తే ఆపుచేసుకొన్నారు ప్రెశిడెంటుగారు.

''కంప్లైంట్ పైకి వెళ్ళలేదయ్యా ఇంకా ! వూళ్ళో పెద్దలం మేం వున్నాంగా. ఏమైనా పొరపాట్లు జరిగితే మనలో మనం యిక్కడనే సరిదిద్దుకోవాలి ! అంతకూ కుదరకపోతే ప్రభుత్వం ఎలాగూ వుంది. అంటరానివాళ్ళు అనే ఏహ్యభావంతోనూ దురహంకారంతోనూ వాళ్ళని అగౌరవ పరచినా, అంటరానితనాన్ని ప్రోత్సహించినా శిక్ష ఏమిటో తెలుసా శాస్త్రులుగారూ ?''

ప్రెశిడెంటుగారి పలకరింపుకి తృళ్ళిపడ్డారు శాస్త్రులుగారు.

''ఆ గొడవలు నాకెందుకు బాబూ ! ఏహో నాలుగు మంత్రాలు చదివి రూపాయి డబ్బులు సంపాదించుకొనేవాణ్ణి ! నాలుక కరడుగట్టుకుపోతే కాఫీనీళ్ళు తాగుదామని నా శనిఘడియలకొద్దీ ఆ క్షణాల శెట్టిగారి కొట్లో దూరా. నా కర్మకొద్దీ ఈ గొడవంతా నా కళ్ళ ఎదుటనే జరిగింది. ఇందులో నా ప్రమేయం ఏమీలేదు బాబూ ! ప్రోత్సహించడం అసలేలేదు ! నన్ను యిరికించకండి !''

లబోదిబోమన్నారు శాస్త్రులుగారు.

''అయితే ఆణ్ణి రెచ్చగొట్టింది నేనా శాస్త్రులుగారూ ? ఆడు రాగానే లేచిపోయి గొడవచేసింది మీరు కాదూ ? ఆడు కొట్లోకి వస్తే వొప్పుకోమని మీరంతా అన్నారుకదా? నేనేమీ అనలేదు ప్రెశిడెంటు గారూ ! పెసరట్టు కావాలన్నాడు జీలకర్ర తెప్పించి వేసియిస్తానన్నాను ! ఈ శాస్త్రుల్లుగారే కోటేసుని తీసుకొచ్చి నానారభసా చేయించారు !''

అన్న శెట్టి మాటలకి తోక తొక్కిన పాములా లేచారు శాస్త్రులుగారు.

"ఇదిగో శెట్టీ! నేను మంచివాణ్ణి గాను... ఆ కోటేసుగాణ్ణి పిలుచుకురమ్మని చెప్పింది నీవు కదూ? నీ కోమటి యుక్తులూ కుయుక్తులూ నా దగ్గర పనికిరావు!"

వారి పోట్లాటకి విసిగెత్తిపోయారు ప్రెశిడెంటుగారు.

"అబ్బబ్బ! వూరుకోండయ్యా! ఇప్పుడు ఏమీ కొంపలు మునిగిపోలేదు!"

ఆయన మాటలు హామీగా ధ్వనించాయ్ వారికి.

"ఇప్పుడేం చెయ్యమంటారు?" ఏకకంఠంతో అడిగారు.

"ఈ గొడవ నా దగ్గరకి వచ్చింది. నేను సరిదిద్దలేకపోతే అధికారుల దగ్గరకి పోతుంది. చేసినది పొరపాటని ఒప్పుకోవాలి. మరోసారిలా జరక్కుండా వుండాలి!" అన్నారు.

"అలాగే బాబూ! ఆడికి క్షమాపణ చెప్పుకొంటా! వాడి బాకీ అంతా కొట్టి పారేస్తా! కేసులదాకా వెళ్లనీయకండి బాబూ!" బేరానికి దిగాడు శెట్టి.

"అంతటితో చాలదు శెట్టీ!" అని ఆగారు ప్రెశిడెంటుగారు ఏవిటి చెబుతారో అని ఆతృతగా చూసారు శాస్త్రులుగారు

"శలవీయండి బాబూ!" అన్నాడు శెట్టి.

"రేపు వాడి కులస్తులందరూ నీ కొట్టుకి వస్తారు... టిఫిన్లూ, కాఫీలు బల్లలమీదనే తినిపించాలి!"

సందిగ్ధావస్థలో పడ్డాడు శెట్టి. వెనుక నుయ్యి ముందు గొయ్యి. ఆలోచిస్తూ వుండి పోయాడు.

"ఏమంటావ్?" అడిగారు ప్రెశిడెంటు గారు.

"అలాగే బాబూ! తవఁరెలా చెబితే అలాగే!" అన్నాడు అంతటితోనైనా గొడవ వదలితే చాలునని.

"ఏం పంతులుగారూ? మీరే మంటారు?"

"అలాగే కానీయండి! కాలం మారింది! మనవూఁ మారాలి! కానీ నాదొక చిన్న మనవి!" అన్నారు శాస్త్రులు.

"చెప్పండి మంచి సూచనే అయితే అలాగే చేద్దాం!"

* * *

ఇంట గెలుపు

ఉదయం ఏడుగంటలయేసరికి తన కులస్తులని పదిమందిని వెంటబెట్టుకొని శెట్టి కొట్లోకి జొరబడ్డాడు రావులు పెద్ద హీరోలా. లాఁగ్ బెంచీలమీదా కుర్చీలమీదా కూర్చున్నారంతా. కోటేసూ వీరయ్యలు మాత్రం వీధి గుమ్మంలోనే నిలబడివుండిపోయారు.

"మీరు కూడా లోనికి వెళ్లండి!" అన్నారు శాస్త్రులుగారు అప్పుడే వచ్చి.

"తవఁరుకూడా ఇక్కడికి యిలాటప్పుడు ఎందుకు వచ్చినారు బాబూ? ఎదవ ఎంత సెప్పినా యిన్నాడుకాదు! మొండిఎదవ! తవఁరిక్కడ నుంచి ఎల్లిపొండి బాబూ!" ప్రతిమాలాడు కోటేసు.

"కాలం మారింది తరమూ మారింది. మనం కూడా మారాలి! లోనికి వెళ్లి బల్ల మీద కూర్చోండి!" అన్నారు మరలా.

తాజా వార్తలకు
ఆంధ్రపత్రిక
చదవండి!

"వద్దు బాబూ! మావిక్కడే నిలబడి టీ చుక్క తాగేసి ఎల్లిపోతాం!" అన్నాడు వీరయ్య.

"సరే మీ యిష్టం!" అంటూ లోనికి పోయారు శాస్త్రులుగారు.

కోటేసు కోపంగా కొడుకుని చూసి పళ్ళు కొరికాడు. కానీ వాడు లక్ష్యపెట్టలేదు.

శాస్త్రులుగారు దగ్గరుండి ముందుగా శెట్టిచేత బల్లలమీద మంచినీళ్ళ గ్లాసులు పెట్టించారు.

"ఏటి సెట్టిగారూ! ఈయేఁ టిఫినూ?"

ఎక్కసెక్కంగా అడిగాడు రావులు.

"ఈరోజు స్పెషల్‌గా సాంబారిడ్లీ సేయించా!"

"సాంబారు ఎక్కువగావేసి మొత్తం పదకొండు ప్లేట్లు పట్రండి. చెంచాలు గూడా యియ్యాల!"

"అలాగే బాబూ!" నమ్రతగా అంటూ లోనికి వెళ్ళాడు శెట్టి. పని కుర్రాడిచేత ఇడ్లీ ప్లేట్లు సాంబారు బాల్చీ పట్టించు కొచ్చాడు.

ఇడ్లీ ప్లేట్లు వరసగా వుంచాడు ఆ కుర్రాడు.

ఆ కుర్రాణ్ణి చూసి అంతా నిర్ఘాంత పోయారు. చివాల్న లేచి నిలబడ్డారంతా.

"ఆ గురవడి చేత్తో ఏవిచ్చినా తినం! ఆణ్ణి బయటకి పంపించండి!" కేకేసాడు రావులు.

"ఏం? ఎందుకని? ఈ వేళనుంచీ ఆణ్ణి పనికి పెట్టుకున్నా! ఆడూ మీ కులం వాడే కదా!" అన్నాడు శెట్టి

"మా కులం ఒకటే అయినా జాతులు వేరు! మా కులంలో వాళ్ల జాతి తక్కువ. వాళ్ల చేతి మంచినీళ్లైనా తాగం!" కస్సుమన్నాడు రావులు.

"తప్పు బాబూ! ఒకరి కులాన్ని జాతినీ మరొకరు కించపర్చకూడదు! అసహ్యించుకో కూడదు! అది చాలా పెద్ద నేరం!" సౌమ్యంగా చెప్పారు శాస్త్రులుగారు.

"ఈ నాటకం అంతా మీరే ఆడిస్తున్నా రన్నమాట! నిన్నేటి సేత్తానో మూడు!" అంటూ అవమానం భరించలేక ఒంటికాలి మీద లేచాడు రావులు.

కోటేసు ఒక్క గెంతులో కొడుకుని పట్టుకొని ఆపాడు. "మన కులంలోనే ఒక జాతివాణ్ణి మరొక జాతివాడు అవమాని పర్చుకుంటున్నార్రా! ఒక జాతివాడింట్లో మరో జాతివాళ్లం యిస్తరెయ్యం! ఆళ్ల చేతినీళ్ళు తాగం! మనలో మనకే సఖ్యం లేదురా! అయికమత్తెం అసలే లేదురా! అంటరానితనం మనలోంచే ముందస్తుగా పోవాలిరా. మనవందరవూఁ కల్సిగట్టుగా వుండాలిరా! ఆ తర్వాత పెద్ద కులాలవాళ్ళు మనల్ని అవమానపరిత్తే పభుత్వం వుందిరా! ఇంట గెలిచి రచ్చ గెలవాలిరా! అంచేత నోరు మూసుకొని టిపెన్లు తినండి!" అంటూ ఒక ప్లేటు అందుకొని ముందుగా తినడం ప్రారంభించాడు కోటేసు

"మన జాతి పెద్దోడు సెప్పినాడుగందా! తినండే!" అన్నాడు ఒకడు.

అంతా తినడానికి వుపక్రమించారు. సాంబారు బాల్చీ పట్టుకొన్నారు శాస్త్రులు గారు. ★